మియాపూర్ డివిజన్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద వినతి పత్రంతో బీఆర్ఎస్ నేతలు శ్రీనివాస్, కిరణ్‌యాదవ్

నానక్‌రాంగూడ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా

కూకట్‌పల్లిలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీశ్‌గౌడ్, బీఆర్ఎస్ నేతలు

అన్నం పెట్టే చేతులకు బేడీలా..!

- లగచర్ల రైతుల నిర్బంధంపై బీఆర్ఎస్ నిరసన..
- రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాలు
- గ్రేటర్ వ్యాప్తంగా అన్నదాతలకు మద్దతుగా తరలివచ్చిన గులాబీశ్రేణులు
- అక్రమ కేసులను ఎత్తివేయాలి డిమాండ్

ఎద్దు ఎడ్చిన వ్యవసాయం.. రైతు ఎడ్చిన రాజ్యం బాగుపడదు

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 17: ఎద్దు ఎడ్చిన వ్యవసాయం, రైతు ఎడ్చిన రాజ్యం బాగుపడినట్లు చరిత్రలో లేదని, లగచర్ల రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను ప్రభుత్వం విరమించుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో నల్లచొక్క ధరించి ఎమ్మెల్యే కృష్ణారావు నిరసనలో పాల్గొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, జైళ్లలో నిర్బంధించడం బాధకరమన్నారు. వారిపై థర్డ్ డీగ్రి ప్రయోగించి, రైతన్నల చేతులకు బేడీలు వేసి వేధించడం సరికాదన్నారు. ప్రభుత్వం నిరంకుశమైన పాలన కొనసాగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు జైళ్లలో మగ్గుతుండగా.. ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారని, రాష్ట్ర ప్రగతిని ఆధోగతి పాలు చేస్తూ... బుద్ధి హీనమైన నిర్ణయాలు తీసుకుంటుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దైవ సమానులైన అంబేద్కర్ బుద్ధిని ప్రసాదించాలని ప్రార్థించారు. ప్రభుత్వం రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేసి, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అసమర్థమైన పాలనలతో ప్రజలను ఇబ్బందులు పెడుతున్న పాలకులు తీరుమార్చుకోవాలన్నారు. దేశంలోని ప్రజలకు సమానత్వాన్ని ప్రసాదించి దేశానికి దిక్సూచిగా నిలిచిన పవిత్రమైన గ్రంథం రాజ్యాంగం సాక్షిగా లగచర్ల రైతులను న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

మాదాపూర్ డివిజన్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్

ఆల్విన్ కాలనీ డివిజన్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీశ్‌రావు, పార్టీ శ్రేణులు

అంబేద్కర్ వై జంక్షన్‌లో..

కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ.. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నేతలు వై జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. లగచర్లలో రైతులపై అన్యాయంగా కేసులు పెట్టి వేధిస్తుందని, తీవ్రవాదుల్లాగా రైతులకు బేడీలు వేయడం బాధకరమన్నారు. రైతులపై పెట్టిన కేసులను విరమించుకోవాలని, రైతు కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీశ్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్రభాకర్‌గౌడ్, కృష్ణారెడ్డి, వెంకటేశ్ చౌదరి, రాజేశ్‌రాయ్, బొట్టు విష్ణు, పవన్‌కుమార్, పాతూరి గోపి, సాయి శ్రీనివాస్, రమణ, భాస్కర్‌రావు, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

లగచర్ల రైతులను విడుదల చేయాలి..

మాదాపూర్: లగచర్ల రైతులను విడుదల చేయాలని బీఆర్ఎస్ మాదాపూర్ డివిజన్ గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులు, సీనియర్ నాయకుల సమక్షంలో మాదాపూర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వినతి పత్రం సమర్పించిన అనంతరం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భిక్షపతి ముదిరాజ్, బాబుమియా, గౌస్, రాజు, అల్లావుద్దీన్ పటేల్, నస్కంటి నరసింహ, ఎస్ఏ రహీం, ఆకుల వసంత్, అశోక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రైతులపై అక్రమ కేసులు బాధాకరం..

బాలానగర్: ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ హస్మత్‌పేట చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కర్రె జంగయ్య, సయ్యద్ ఎజాజ్, ఇర్ఫాన్, మేకల హరినాథ్, మన్నె ఉదయ్ యాదవ్, మట్టి శ్రీను, గడ్డం నర్సింగ్ రావు, ఖదీర్, పోచయ్య, పిట్లరాజు ముదిరాజ్, మిరాజ్, సంతోషి, శశికల, మంజుల, కమల, పద్మ, శాలిని, ఉమ, శ్రీనివాస్‌రెడ్డిలతో బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ వినతి..

శేరిలింగంపల్లి: దేశానికి అన్నం పెట్టే రైతులకు బేడీలు వేయడం అన్యాయమని, లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. మంగళవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్‌రాంగూడలో లగచర్ల రైతులకు మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విదానాలను నిరసిస్తూ ప్లకార్డులు పట్టుకొని బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన కొనసాగించారు. బీఆర్ఎస్ నాయకులు చెన్నంరాజు ముదిరాజ్, జంగయ్య యాదవ్, దారుగుపల్లి నరేశ్, సతీశ్ ముదిరాజ్, అశోక్ యాదవ్, జగదీశ్‌తో పాటు మహిళా నాయకురాలు అంజమ్మ, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

కర్షకులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

మియాపూర్: కర్షకులపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవిరంగారావు డిమాండ్ చేశారు. వివేకానందనగర్ డివిజన్ ఆర్‌పీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు మాచర్ల భద్రయ్య, ఆంజనేయులు, జగదీశ్, యశ్వంత్, ప్రవీణ్, సతీశ్‌కుమార్, కిరణ్, సత్యనారాయణ, లక్ష్మణ్, బాబు పాల్గొన్నారు.

హైదర్‌నగర్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పార్టీ శ్రేణులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి వినతిని అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, నక్క శ్రీనివాస్, కలీం, సతీశ్‌రావు, వెంకట్రావ్, అబీబ్, షరీఫ్, అమీత్, సుధాకర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, కిషన్‌రాఇవు, రఘు, లతీఫ్, ఆశు, సత్తార్, శ్రీనివాస్‌రావు, సదా శివరావు తదితరులు పాల్గొన్నారు.

ఆల్విన్ కాలనీ డివిజన్‌లో బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీశ్‌రావు ఆధ్వర్యంలో మహంకాళి నగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు రాములు, రామస్వామి, రమేశ్‌రావు, నాగేశ్వర్‌రావు, జనార్దన్ రావు, రాజు, శ్రీధర్, రాజు, బాలస్వామి, కల్యాణ్, చంద్రశేఖర్, రమేశ్, రాంబాబు, జీవన్‌రెడ్డి, అనీల్, శివ, సంతోష్, నర్సింహ, అరవిందకుమార్, మునీర్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్ డివిజన్ మక్తా మహబూబ్‌పేట్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ నేతలు కిరణ్‌యాదవ్, గోపరాజు శ్రీనివాస్‌రావు నర్సింగ్, హనీఫ్, శ్రీనివాస్, రవి, రాజు, రామకృష్ణంరాజు, ముజీఫ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

హైదర్‌నగర్ డివిజన్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, శ్రేణులు

కూకట్‌పల్లిలో అంబేద్కర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ బాబురావు, బీఆర్ఎస్ పార్టీ నేతలు

దుకాణాల బయట చెత్తడబ్బాలు పెట్టాలి...

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 17: వ్యాపార సముదాయాలు, దుకాణాల బయట తప్పని సరిగా చెత్త డబ్బాలను ఏర్పాటు చేయాలని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలుంటాయని మూసాపేట సర్కిల్ ఏఎంహెచ్‌వో కార్తీక్ అన్నారు. మంగళవారం మూసాపేట సర్కిల్ కార్యాలయంలో ఆయా డివిజన్‌లకు చెందిన దుకాణాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ప్రతి దుకాణంలో 35 లీటర్ల చెత్తడబ్బాను పెట్టాలని, నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వినియోగించరాదన్నారు. హోటల్స్, తినుబండారాల షాపులు నిర్వాహకులు తప్పని సరిగా నియమాలను పాటించాలన్నారు. తడిపొడి చెత్తను వేరుచేయాలని, దుకాణాలకు సంబంధించి ట్రైడ్ లైసెన్స్ తీసుకోవాలన్నారు. నియమనిబంధనలు పాటించకుంటే భారీ జరిమానాలతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎస్ఎస్‌లు, ఎస్ఆర్‌పీలు, ఎస్ఎఫ్ఏలు, ఆయా దుకాణాల నిర్వాహకులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The general public hereby informed that my client namely SANEM RAJSHEKAR GOUD S/o.SANEM SATHYANARAYANA GOUD, aged about: 52 Years, Resident of H.No.1-3-756 and 757/1, Kavadiguda, Behind Old PS, Kavadiguda, Musheerabad, Hyderabad-5000080, intending into enter into Agreement of sale with Mrs. NAJMA JABEEN W/o. Mohammed Hussamuddin, R/o. H.No. 8-1-307/3 & 8/AET/D-1108, Shaikpet, Near Post office, Golconda, Hyderabad, T.S. and Mohammed Abdul Majeed Khan S/o.Mohammed Abdul Rasheed Khan, R/o.H.No.19-3-528/1/10/A, Jahanuma, Charminar, Hyderabad, in respect of purchasing of property i.e. Eastern Part of House bearing GHMC Door No. 1-60/30/15/136, (PTIN No.1119916842) on Part of Plot No.15, admeasuring 90.0 Sq.yd or 75.24 Sq.mtrs, (Out of 194 Sq. yards) having built up area 2197.44 Sft (out of 5075 Sq.feet) with RCC Roof consisting of Ground, First and Second floor, situated at "ANJAIAH NAGAR" Gachibowli Village, Serilingampally Mandal, GHMC Serilingampally Circle, Ranga Reddy District, Telangana State, bounded by North: 20'-0" Wide Road, South: Neighbour's House on Plot No.14, East: Neighbour's House on Plot No.16, West: Part of House No.1-60/30/15/136 on Part of Plot No.15. If any person/s, Financial Institutions, Banks, Government etc., have got any objection or any rights, title, or interest whatsoever in respect of the above transaction,, they shall/intimate me about the same along with original documents within 7 days or else my client shall go ahead with the above deal and in default the sale will be completed and objection if any received thereafter may be deemed to have been waived.

Sattor Raghavender Goud, Advocate
#. 3-6-260, Flat No. 303, Madhuri Mansion, Himayatnagar, Hyderabad-500029.
Ph: 9885666866
Email: advocateraghavender@gmail.com

విద్యార్థులు సవాళ్లను అధిగమించాలి

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 17: విద్యార్థులు సవాళ్లను అధిగమిస్తేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తానని ప్రిన్సిపాల్ వెంకటయ్య అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆస్మాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరియర్ అవేర్‌నెస్ కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్‌పై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణతో చదువుకోవాన్నారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని, సమాజానికి సేవలందించేలా ఎదగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయదారుడు రిమాండ్

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 17: గంజాయి విక్రయిస్తున్న యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. సీఐ విజయవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. కొంపల్లి శ్రీనివాస్‌నగర్ కాలనీకి చెందిన అఖిల్‌వర్మ భూపతిరాజు (32) ప్రైవేట్ ఉద్యోగి. మత్తు పదార్థాలకు బానిసైన అతడు ఇటీవల హిమాచల్‌ప్రదేశ్ నుంచి గంజాయిని తెచ్చుకున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు నార్కొటిక్, స్థానిక పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా తన వద్ద 115 గ్రాముల గంజాయి లభించడంతో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించిన్నట్లు తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

జగద్గిరిగుట్ట, డిసెంబర్ 17: పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసిన ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాజులరామారం డివిజన్ ఉషోదయ కాలనీలో కొందరు పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించి.. ఇలియాజ్, జహీర్, పహీం, షాదుల్, సలీంను అరెస్ట్ చేశారు. రూ.44వేల నగదు, 5సెల్‌ఫోన్లు, పేకాట సామగ్రి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

వరకట్నం వేధింపులు.. మహిళ మృతి

భర్తకు రిమాండ్.. అత్తామామలకు నోటీసులు

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 17: అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేసి భార్య మృతికి కారకుడైనా భర్తను రిమాండ్‌కు తరలించగా అత్తామామలకు నోటీసులు జారీ చేసిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుండ్లపోచంపల్లిలోని యూఎస్ఓ ఆర్కెడ్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న పిన్న శశీకాంత్ సుమ దంపతులకు వరుణ్‌సాయి(5), చాణిక్య 15 నెలల పిల్లలు ఉన్నారు. అయితే కొద్ది రోజులుగా అదనపు కట్నం కోసం భర్త శశీకాంత్‌తో పాటు అత్తామామలు సుమను వేధించడంతో పలుమార్లు ఇరువురి కుటుంబ సభ్యుల మధ్య సయోధ్య కుదిర్చారు. అయినా వారి తీరు మారకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురైన సుమ నవంబర్ 10న ఉదయం గుండ్లపోచంపల్లిలోని రైల్వేట్రాక్‌పై ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో మృతురాలి తల్లి మీనా ఈనెల 4న పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టగా భర్త శశీకాంత్‌ను రిమాండ్‌కు తరలించగా వృద్ధులైనా అత్తమామలకు నోటీసులు జారీ చేసిన్నట్లు తెలిపారు.

కొంపల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణలోని అండర్‌గ్రౌండ్ వాటర్ ట్యాంకులను కూల్చివేసిన దృశ్యం

ప్రజా ఆస్తులకు రక్షణ కరువు..!

- లక్షల విలువ చేసే నీటి ట్యాంకులు.. పార్కు పరికరాల కూల్చివేతలు
- నిబంధనలకు విరుద్ధమని అడ్డుకున్న స్థానికులు
- చేతులెత్తేసిన అధికార యంత్రాంగం

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 17: భవిష్యత్ ప్రణాళికలు లేవు.. నిబంధనల పట్టింపే లేదు.. పాలకవర్గ ముసాయిదా తీర్మాణం అంతకన్నా లేదు.. మరి ఎవరి కోసం.. ఎందు కోసం ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయాల్సి వచ్చిందని కొంపల్లి మున్సిపాలిటీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దాదాపుగా లక్షలు విలువ చేసే రెండు అండర్ గ్రౌండ్ వాటర్ ట్యాంకుల నిర్మాణంతో పాటు మరో బహిర్గత ట్యాంకు, పార్కును ధ్వంసం చేశారు. కొంపల్లి మున్సిపాలిటీ పరిధి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గతంలో ఇక్కడి ప్రజల దాహర్తిని తీర్చేందుకు గత ప్రభుత్వాల హయాంలో గ్రామ పంచాయితీల కాలంలో దాదాపుగా మంచినీటి సదుపాయం కోసం సుమారు రూ.50 లక్షలకు పైగా వ్యయంతో 14 లక్షల నీటి సామార్థ్యంతో రెండు అండర్‌గ్రౌండ్ వాటర్‌ట్యాంకులతో పాటు మరో లక్ష లీటర్ల సామర్థ్యం కలిగిన బహిర్గత ట్యాంకులను కూల్చివేయడంతో పాటు ఇటీవల పిల్లలు, స్థానికుల అవసరాల కోసం రూ.10 లక్షల విలువ చేసే ఓపెన్ జిమ్‌ను తొలగించారు. దీనికి సంబంధించిన సమాచారాన్ని ప్రస్తుత మున్సిపాలిటీ పాలకవర్గంలో ఎలాంటి చర్చ లేకపోవడం ఒక ఎత్తయితే.. కనీసం మున్సిపాలిటీ కమిషనర్, జలమండలి విభాగం డీజీఎంకు సమాచారం కూడా లేకుండా ప్రైవేట్ కాంట్రాక్టర్ పూర్తిగా తొలగించడం పట్ల స్థానికంగా ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. మంగళవారం కూల్చివేతల పనులు కొనసాగుతుండగా.. స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేసి పనులను నిలిపివేశారు. నిబంధనల మేరకు ప్రభుత్వ ఆస్తులను తొలగించాల్సి వస్తే దానిని సంబంధిత కలెక్టరేట్ స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి.. క్వాలిటీ కంట్రోల్ విభాగం పరిశీలించిన తర్వాత అక్కడి నుంచి అనుమతులు వస్తే తొలగించాల్సిన అవసరం ఉండేదని, కానీ వీటన్నింటికి తావునివ్వకుండా ప్రజాధనం దుర్వినియోగం చేసేలా ప్రజా ఆస్తులను విచ్చలవిడిగా తొలగించడం ద్వారా తీవ్ర వ్యతిరేకత నెలకొన్నది. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తున్న వ్యవహారంపై కనీసం అధికార యంత్రాంగానికి సమాచారం లేకపోలేవడం విడ్డూరంగా ఉందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై జిల్లా యంత్రాంగం స్పందించి నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిన కూల్చివేతలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం

ప్రభుత్వ ఆస్తుల ధ్వంసంపై తమకు సమాచారం అందిన వెంటనే పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం. విచారణ అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.

– కొంపల్లి జలమండలి డీజీఎం త్రినాథ్‌రావు

నూతన రోడ్డు నిర్మించాలని నిరసన

జీడిమెట్ల, డిసెంబర్ 17: సూరారం కాలనీ దయానంద్‌నగర్‌లో నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని మంగళవారం జై శ్రీరామ్ నగర్ కమిటీ సభ్యులు, దయానంద్‌నగర్ బస్తీ వాసులు, జై సంతోషినగర్ వాసులు కాలనీ బస్‌స్టాప్ వద్ద ఆందోళన చేపట్టి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జై శ్రీరామ్ నగర్ కాలనీ బస్‌స్టాప్ నుంచి దయానంద్‌నగర్ వైపు ప్రయాణం చేసే రోడ్డు మార్గం ఐదు సంవత్సరాలుగా నూతన రోడ్డుకు నోచుకోవడం లేదని.. రోడ్డు మంజూరైందని అధికారులు చెబుతున్నప్పటికీ.. కొంతమంది ఆటంకాలు సృష్టించి రోడ్డు వేయకుండా అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో రోడ్డుపై ప్రయాణం సాగించాలంటే ఇబ్బందులకు గురవుతున్నామని.. తమ సమస్యను అధికారులు గుర్తించి వెంటనే పరిష్కరించాలని కోరారు.

సమగ్రంగా తాగునీరు సరఫరా చేసేలా చర్యలు

బాలానగర్, డిసెంబర్ 17: అల్లాపూర్ డివిజన్ ప్రజలకు సమగ్రంగా తాగునీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటానని కార్పొరేటర్ సబీహాబేగం తెలిపారు. మంగళవారం పర్వత్‌నగర్ వార్డు కార్యాలయంలో కార్పొరేటర్‌ను కలిసిన మహిళలు తాగునీటి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా జలమండలి అధికారులతో మాట్లాడి తాగునీటి సమస్యను పరిష్కరించాలని సూచించారు.

నాలాపై ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి

కూకట్‌పల్లి జడ్పీకి కార్పొరేటర్ వినతి

బాలానగర్, డిసెంబర్ 17: నాగార్జునకాలనీ–అక్షయ్ ఎన్‌క్లేవ్ నాలా ఫెన్సింగ్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు మంగళవారం ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్షయ్ ఎన్‌క్లేవ్– నాగార్జున కాలనీ నాలా ప్రమాదకరంగా తయారైందని.. ఈ నాలా కల్వర్ట్ మీదుగా ఎన్ఎస్‌కేకే హైస్కూల్‌కు విద్యార్థులు ప్రయాణం సాగిస్తున్న నేపథ్యంలో నాలాలో పడిపోయే ప్రమదాం ఉందని సూచించారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, పెన్నులు, బుక్కులు, బూట్లు పంపిణీ చేస్తున్న సంకల్ప్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజింగ్ అధ్యక్షుడు, బీజేపీ ఓబీసీ సెల్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దబుద్దుల సతీశ్‌సాగర్. చిత్రంలో ఉపాధ్యాయులు
– కుత్బుల్లాపూర్, డిసెంబర్ 17

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

కొండాపూర్, డిసెంబర్ 17: మాదాపూర్‌లోని శిల్పారామంలో కొనసాగుతున్న ఆలిండియా క్రాఫ్ట్స్ మేళాకు వినియోగదారుల నుంచి విశేష స్పందన లభిస్తుంది. వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన చేనేత, హస్తకళాకారుల ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. మేళాకు విచ్చేసే సందర్శకులకు ప్రత్యేక ఆహ్లాదాన్ని అందించేందుకు సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా మంగళవారం శాంతి చంద్రిక, వరవీణా మ్యూజిక్ అకాడమీ బృందం స్వరాంజలి ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం చంద్రశేఖర్ శిష్య బృందం కూచిపూడి నృత్యరూపకం సందర్శకులను అలరించాయి.

సుందరీకరించిన జంక్షన్ల ప్రారంభం

శేరిలింగంపల్లి, డిసెంబర్ 17: గచ్చిబౌలి స్టేడియం, ఖాజగూడ జంక్షన్, బయోడైవర్సిటీ జంక్షన్, జేఆర్‌సీ జంక్షన్ల వద్ద జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో అదనపు హంగులు, సరికొత్త బొమ్మలు, విద్యుత్ దీపాలతో అలంకరించిన కూడళ్ల ప్రాంగణాలను పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీతో కలిసి నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, శ్రీకాంత్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

పెంపుడు జంతువులకు శ్మశాన వాటిక

శేరిలింగంపల్లి, డిసెంబర్ 17: మూగ జీవాలు విశ్వాసానికి మారుపేరని, పెంపుడు జంతువులు చనిపోతే ఎక్కడపడితే అక్కడ పారవేయకుండా వాటిని దహనం చేసేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మహాప్రస్థానం ఎంతగానో ఉపయోగపడుతుందని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లిలోని గోపన్‌పల్లిలో జీహెచ్ఎంసీ, రాగ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించిన శునక మహాప్రస్థానాన్ని మంగళవారం ప్రారంభించారు.